

## హంద్రీ నీవా సుజల స్రవంతి కాలువ పనులను పరిశీలన

**పుట్టపర్తి–ఆగస్టు,8 నవభూమి:** జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ నందు యుద్ధ ప్రాతిపదికన జరుగుచున్న పనులను శుక్రవారం పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ప్యాకేజి –4 లోని సొరంగం (కి మీ 358.000 %శీ% కె ఎం 360.100) చివరి భాగం నందు జరుగు పనులను పరిశీలించి శరవేగంగా పనులను పూర్తిచేయమని అధికారులను ఆదేశించడం జరిగినది. సొరంగం లోపలికి సుమారుగా 600మీ. మేరకు వెళ్లి పనులను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంలోఎంత మేరకు మట్టి పని, ఏస్ఎఫ్ ఆర్ సి లైనింగ్ పనులు జరిగినదని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాలువ యొక్క వివరములు తెలుసుకొని క్రిందకు అనగా పుంగనూరు బ్రాంచ్ కాలువ మరియు కుప్పం బ్రాంచ్ కాలువ కు నీరు పంపుటకు సిద్ధంగా ఉండమని ఆజ్ఞాపించారు. అంతేకాకుండా ఏ పి ఎస్పీడీసీఎల్ వారిని కాలువ లోని కాలువ గట్టున ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించమని ఆదేశించారు. పై చెప్పిన పనులు ఆగష్టు – 15 లోపల పూర్తి చేయాలని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమం లో శ్రీ సత్య సాయి జిల్లా ఉన్నతాధికారులు ఎ .రాజా స్వరూప్ కుమార్ , మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట కొలువు తీరిన శ్రీ లక్ష్మీదేవి



**దెందులూరు ఆగస్టు 8 నవభూమి :** ఏలూరులో వాడ వాడలా అమ్మవారి దేవాలయంలో పోటెత్తిన మహిళా భక్తులు,ఎంతో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి పూజలను ఘనంగా నిర్వహించారు. శ్రీ వరలక్ష్మి వ్రతం సందర్భంగా ప్రతి ఇంట కొలువుదీరిన అమ్మవారి ఫోటోలు,అమ్మవారి ప్రతిమలతో చక్కగా అలంకరించుకొని వండిన పిండివంటలతో గారెలు,బూరెలు,చక్కెర పొంగలి,క్షీరన్నం చలివిడి,వడపప్పు,పానకం,వివిధ రకముల ఫ్రూట్స్ వివిధ రకముల పుష్పాలతో అందంగా అలంకరించుకొని ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలను ఘనంగా నిర్వహించుకుని ముక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంలో ఆయా ప్రాంతాల్లో ఇరుగుపొరుగు వారిని పేరంటాలుగా పిలుచుకొని ఒకరికి ఒకరు ఇస్తున్నమ్మ వాయనం పుచ్చుకొంటినమ్మ వాయనం అంటూ ఒకరికి ఒకరు తీసుకున్నారు. చిన్నపిల్లల నుండి పెద్దవాళ్ల వరకు హిందూ సాంప్రదాయాల దుస్తులను ధరించుకొని అమ్మవారి ఆలయాలకు వెళ్లి ఆయా దేవాలయాలలో అర్చకులతో వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలను నిర్వహించుకుని తీర్థ,ప్రసాదాలను స్వీకరించారు.

## ప్రతిపక్షంగా కూడా విఫలమైన ఏకైక పార్టీ వైసీపీ

### బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్



**బాపట్ల – నవభూమి :** ప్రతిపక్షంగా కూడా విఫలమైన ఏకైక పార్టీ వైసీపీ పార్టీ ,ప్రజా సమస్యలపై అసెంబ్లీ కూడా రాలేని పార్టీ వైసీపీ అని బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడే దమ్ము వై సీపీ నాయకులకు ఉందా ,బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే పేరుతో వైసీపీ నాయకులు ఆడుతున్న డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని అభివృద్ధి అనేదే లేకుండా చేసిన దుర్మార్గపు పాలన జగన్ ది అని అన్నారు. సంవత్సరానికి ఒకసారి పార్టీ మారే వ్యక్తులు ఎవరో బాపట్ల ప్రజల మొత్తానికి తెలుసు అని ఎవరిని తిరిగి ప్రజలు మరలా ఎన్నుకుంటారే కాలమే నిర్ణయించిద్దని గతంలో తనని విమర్శించిన వారిని పక్కన పెట్టుకొని, మాజీ ఎమ్మెల్యే రఘుపతి చేస్తున్న చీప్ పాలిటిక్స్ హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఎవరు ఏమి చేసారో అందరికీ తెలుసు అని,ఏదో మభ్యపెట్టి మాటలు చెబుతూ, తమ రాజకీయ మనగడ కోసం వైసీపీ నాయకులు చేస్తున్న డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పార్టీలకతీతంగా పనిచేస్తున్న నాయకుల పై బురద జల్లాలి అనుకుంటే ఈసారి ఆ డిపాజిట్లు కూడా రావని, అది గుర్తుపెట్టుకోవాలన్నారు. వైసీపీ నాయకులు గత ఐదు సంవత్సరాలలో వైసీపీ పాలనలో బాపట్ల అభివృద్ధి కొరకు ఎవరు ఏమి చేశారో ప్రజలు గ్రహించి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పినా ఇంకా అసత్య ఆరోపణలు చేస్తూ కాలం గడుపుతున్న వైసీపీ నాయకులకు తగిన గుణపాఠం ప్రజలే చెబుతారన్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని 20 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లిన వైసీపీ పాలన ప్రజలు కోరడం లేదని అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతున్న కూటమి ప్రభుత్వ పాలన ప్రజలు ఇష్టపడుతున్నారన్నారు.

## కోసిగిలో ఘనంగా శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు ప్రారంభం



**కోసిగి ఆగస్టు 8 (నవభూమి):**మండల కేంద్రమైన కోసిగి లోని కడేపాలెం, సిద్ధప్పపాలెం కాలనీలలో వెలిసిన తొగుటవీర క్షత్రియ ఆరాధ్య దైవమైన శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు శనివారం నాడు ఘనంగా ప్రారంభ మయ్యాయి .శ్రావణమాస మాగసుద్ధ పౌర్ణమి ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు గోవిందస్వామి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సమక్షంలో అమ్మవారికి జలాభిషేకం, కుంకుమార్చన, పంచామృత అభిషేకము ,ఆకు పూజ, మహా మంగళహారతి ,గావించి ప్రత్యేక పూజలు చేపట్టారు .భక్తులు నైవేద్యం సమర్పించి నారికేలలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. సాయంకాలం తుంగభద్ర నది జలాలను జ్యోతులలో కొలువుంచి మేళతాళాలు డప్పు వాయిద్యాలు కలశాలతో ఊరేగింపుగా బయలుదేరి ఆలయం చెంతకు చేరుకున్నారు నేడు వేకువ జామున అమ్మవారి స్వగృహం నుంచి జ్యోతి లను వెలిగించుకొని భక్త భజన పాటలను అలరిస్తూ ఊరేగింపుగా జ్యోతి ఉత్సవాలు నిర్వహించి నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు ఓంప్రకాష్ మరియు డిసి నారాయణ లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు కుల బాంధవులు వందలాది మంది భక్తులు మహిళలు పాల్గొన్నారు





# కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవులు

- పార్టీకి బాగా పనిచేసిన వారికే పెద్ద పీట
- స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ జెండా రెప రెప లాడాలి
- పనిచేయని వారిని పక్కన పెడతాం





**అనంతపురం ఆగస్టు 08 నవభూమి బ్యూరో:**తెలుగుదేశం పార్టీకి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవులు లభిస్తాయని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అందుకు నిదర్శనం ఈరోజు సింగిల్ విండో అధ్యక్షులు గా ప్రమాణ స్వీకారం చేస్తున్న గడ్డం రమణారెడ్డి తోపాటు డైరెక్టర్లు గంగుల్లప్ప , నాగేనాయక్ అని గుర్తు చేశారు. నల్ల మాడ ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శుక్రవారం ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై మాట్లాడారు. అంతకు ముందు నల్లమాడకు విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర కు ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి మండల ప్రజలు పూల వర్షం కురిపిస్తూ టపాసులు కాలుస్తూ అపూర్వ స్వాగతం పలికారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున టిడిపి కార్యకర్తలు తరలిరావడంతో నల్లమాడ మండల కేంద్రంలోని సత్తెమ్మ గుడి నుంచి బస్టాండ్ మీదుగా చైతన్య రథం పై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు పాలకవర్గ సభ్యులు రమణారెడ్డి గంగులప్ప, నాగేనాయక్ టిడిపి మండల కన్వీనర్ మైలేసి శంకర్ తో పాటు పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలతో పిఎసిఎస్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, టీడీపీకి బాగా కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవులు లభిస్తాయని అన్నారు. పార్టీకి పనిచేసిన కార్యకర్తలకే పార్టీ తగిన గుర్తింపు ఇచ్చి ప్రభుత్వ పదవుల్లో పెద్ద పీట వేస్తోందని తెలిపారు. అందుకు ఉదాహరణ ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తున్న పాలకవర్గ సభ్యులే నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోని అనేక సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగ గుర్తించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కోరిన వెంటనే ప్రభుత్వం స్పందించి బాబా వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు. అంతే కాకుండా స్వతంత్ర సమరయోధుడు వడ్డెర్ల ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరిక మేరకు ప్రభుత్వం స్పందించి రాష్ట్ర పండుగ గుర్తించి ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తు చేశారు. బుక్కపట్నం చెరువు కింద ముంపురైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరిక మేరకు ప్రభుత్వం స్పందించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల సమస్యల కోసం అత్యంత కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుందని అందుకు ఎమ్మెల్యేకు ప్రజల తరఫున మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జిగా తాను రాత్రి పగలనకా ప్రజలకు సేవ చేస్తున్నానని వెల్లడించారు. కొంత మంది టీడీపీ నాయకులు పార్టీకి ప్రజలకు , సేవలు అందించకుండా పదవులు, పనుల కోసం ముందువరుసలో ఉన్నారని అలాంటి వారిని పక్కన పెట్టి తీరుతామని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీకి పనిచేసిన వారికే పదవులు కట్టబెడతామని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అన్ని గ్రామాలలో రెపరెపలాడాలని అందుకు కార్యకర్తలు సైనికుల పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సింగిల్ విండో ప్రెసిడెంట్ గా ప్రమాణస్వీకారం చేసిన గడ్డం రమణారెడ్డి డైరెక్టర్లు నాగేనాయక్ , గంగులప్పను ఎమ్మెల్యే పల్లె సింధూర ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ప్రత్యేక శాలువాతో సన్మానించి సత్కరించారు.

### అదాని గ్రూప్ ఆప్ సంస్థలతో అధికార పార్టి నాయకులు

# రహస్య మంతనాలు




**మాడుగుల ఆగస్టు 9 నవభూమి:** అదాని గ్రూప్ ఆఫ్ సంస్థలతో అదికారపార్టి నాయకులు రహస్య మంతనాలు జరుపుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు శుక్రవారం వీలేకర్ల సమావేశంలో,మాట్లాడారు చింతలపూడి మారిక మద్యం అదాని హైడ్రోపవర్ ప్లాంట్ నిర్మాణం తల. పెడుతున్న తరుణంలో స్తానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ఢిల్లీ పర్యటనలు ఎక్కువ అయ్యాయని తెలిపారు ఢిల్లిలో అదాని గ్రూప్ ఆఫ్ సంస్థలతో మంతనాలు జరుపుతున్నట్లు అర్థం మౌతుందని తెలిపారు గతనెల. 29 వ తేదీన రైవాడ ఆయకట్టు నీళ్లు విడుదల సందర్భంగా జరిగిన సభలో అదాని హైడ్రోపవర్ ప్లాంట్లు అనుమతులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారని కాని ఇప్పటి వరకు అధికారికంగా ఎటువంటి ప్రకటన రాలేదన్నారు ఇది పూర్తి రైతులను గిరిజనులన మోసం చేయడ మేనని తెలిపారు రైవాడ రిజర్వేయరు క్యాచ్ మెంట్ ఎరియాలో అదాని హైడ్రో పవర్ ప్లాంటుకు అనుమతులు ఇచ్చి రైవాడ ప్రాజెక్టు ఉసురు తీస్తే ప్రజలు చూస్తు ఊరు కోరని కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు,స్థానిక ఎమ్మెల్యే దీనికి పూర్తి బాద్యత వహించాలని డిమాండ్ చేసారు మన్యం జిల్లాలోని గిరిజన శాఖమంత్రి ఉండటంసోంత జిల్లాలో గిరిజన పోరాటాలు వారి మనోభావాలను అర్థం చేసుని పట్టుబట్టి అక్కడ గిరిజనులకు నష్టం కలుగకుండా పవర్ ప్లాంట్లు అనుమతులు రద్దు చేయించు కోవడం జరిందన్నారు. ఇక్కడ ప్రజా ప్రతినిధులు స్తానిక ఎమ్మెల్యేలు అదే మాదిరిగా రైతులు గిరిజనులు తరుపున నిలబడాలని కోరారు అలా చేయకుండా ఢిల్లీ లో అదాని గ్రూప్ ఆఫ్ సంస్థలతో రహస్యంగా మంతనాలు జరుపుతూ మరో పక్కన అదాని హైడ్రోపవర్ ప్లాంట్లు అనుమతులు రద్దుచేస్తున్నట్లు రైతులకు గిరిజనులకు మాయమాటలు చెబుతున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు దీనికి కూటమి నాయకులు తగిన మూల్యం చెల్లించు కోక తప్పదని హెచ్చరించారు దేవరాపల్లి కోటపాడు చోడవరం మునగపాక యలమంచిలి రాంబిల్లి వరకు వేలాది ఎకారాలకు సాగునీరు అందిస్తు విశాఖ ప్రజల త్రాగు నీటిని అందిస్తున్న రైవాడ ప్రాజెక్టు క్యాచ్ మెంట్ ఎరియాలో,పెదకోట (రేగులపాలెం) వద్ద 1800 మేగవాట్లు చింతలపూడి (మారిక) పంచాయతీ పరిదిలో శారదా నదిపై 900 మెగావాట్లుకు అదాని హైడ్రోపవర్ ప్లాంట్లు నిర్మాణానికి విద్యుత్ సామర్థం పెంచు కోవచ్చునని చింతలపూడి మారిక ప్రాంతంలో 800 ఎకారాలు పైబడి భూములు తీసుకోవాలని ఈ ప్రభుత్వమే గత నెల 30వ తేదీన జివో నెంబర్ 51ని విడుదల చేసిందన్నారు దినివలన,భవిష్యత్ లో రైవాడ ఆయకట్టు,రైతులు పరిస్థితి అగమ్య గోచ రంగా మార బోతుందని స్పష్టం చేశారు మరోపక్క చింతలపూడి పెదకోట మారిక, ఆదివాసీలను ఇతర పేదలను వారి ఆవాసాలనుండి వెళ్ల గొట్టేందుకు తీవ్ర ప్రయత్నం చేయడం దారుణ మన్నారు,దీన్ని ఒక ప్రక్కనుండి గిరిజనులు ప్రతి ఘటిస్తున్నారని తెలిపారు, గిరిజనులు పోరాటాలను వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ అమోదం పోంది జివో నెంబరు 51 ను విడుదల చేయం, పుండు మీద కారం చల్లి నట్టుగా ఉందన్నారు.

వీటిలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీల షెడ్యూల్డ్ ప్రాంతాలకు పొడిగింపు నియమాలు (పీసా), అటవీ హక్కుల చట్టం ఉన్నాయని అన్నారు. ముఖ్యం గా పీసా చట్టంలోని సెక్షన్ 5 ప్రకారం ఏదైనా భూసే కరణకు ముందు, ప్రభుత్వం వివరణాత్మక ఆదివాసీ తెగ వర్గాల జీవ నోపాధిని కోల్పోయే అవకాశం ఉందన్నారు భూసేకరణ సమస్యకు మించి,స్థానిక నీటి వనరు. లపై ప్రాజెక్టు ఆధారపడటం వలన నీటి భద్రత గురించి, ఈ వనరులపై ఆధారపడిన ఆదివాసీ తెగలు, దిగువ రైవాడ లాంటి బారి ప్రాజెక్టు క్రిందన ఉన్న వేలాది ఎకారాలు ఆయకట్టు రైతులపై దాని సామాజిక ప్రభావం గురించి తీవ్రమైన ఆందోళనలు తలెత్తుతాయని,తెలిపారు ప్రాజెక్టులను నిలుపుదల చేయకపోతే బావితరాలకు తీవ్రమైన ప్రమాదం ఎర్పడుతుందని తెలిపారు, చింతలపూడి మారిక మద్యలో అదాని గ్రూపు ఆఫ సంస్థలు మారిక చింతలపూడి గ్రామాలను కాలిచెయించే ప్రయత్నం ముమ్మరం చేశాయని దీన్ని చింతలపూడి మారిక గ్రామ ప్రజలు సామాజిక ఆర్ధిక సర్వే ను అడ్డుకున్నారని తెలిపారు దీనికి మద్దతు పలక వలసిన ఎమ్మెల్యే ఢిల్లీలో అదాని గ్రూప్ ఆఫ్ సంస్థలతో మంతనాలు జరుపుతున్నారని తెలిపారు రైవాడ కెచ్ మేంట్ ఎరియా లో హైడ్రోపవర్ ప్రాజెక్టులు అనుమతులు పై స్థానిక ఎమ్మెల్యే వైఖరిని స్పష్టం చేయాలని అదాని గ్రూప్ ఆప్ సంస్థలతో రహస్య మంతనాలు మాను కోని రైతులు గిరిజనులు పోరాటానిక మద్దతు పలకాలని అదాని హైడ్రోపవర్ ప్లాంట్లు అనుమతులు రద్దు చేయాలని బహిరంగంగా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వెంకన్న డిమాండ్ చేసారు.

## ఘనంగా మోదుకూరి జాన్సన్ 89వ జయంతి వేడుకలు

**బాపట్ల, ఆగస్టు 8 (నవభూమి):**ఆధునిక తెలుగు నాటక రంగానికి కొత్త ఊపును అందించిన ప్రసిద్ధ సినీ రచయిత మోదుకూరి జాన్సన్ 89వ జయంతి సభ బాపట్లలో ఘనంగా జరిగింది. జమిందారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రావూరి నరసింహ వర్మ, జాన్సన్ రచించిన "నటనాలయం" నాటకం తెలుగు నాటక రంగంలో సరికొత్త ప్రభంజనాన్ని సృష్టించిందని పేర్కొన్నారు. 1978 అసెంబ్లీ ఎన్నికల్లో సినీ నటులు, దర్శకులు, రచయితలు రాజకీయాలలో పోటీ చేయడం ద్వారా సినీరంగ ప్రాముఖ్యతను చాటారని గుర్తు చేశారు. ప్రజాకవి డాక్టర్ ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ, జాన్సన్ మరో ప్రపంచం, దేశోద్ధారకుడు, మానవుడు దానవుడు, సోగ్గాడు, ఇంద్రధనస్సు వంటి చిత్రాలకు కథలు, పాటలు రాశారని తెలిపారు. ఆయన రచించిన "కదిలింది కరుణరథం" పాట చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ, జాన్సన్ నటనాలయం, దేవాలయం, హృదయాలయం వంటి నాటకాలు, దక్కాభిషేకం నవల, కాకి అనే కావ్యం రచించారని గుర్తుచేశారు. ఈ వేడుకలో కీర్తి వెంకటేష్, మర్రి మాల్యాద్రి రావు, ఎం. జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, దగ్గుమల్లి శామ్యూల్, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కె. కాళిదాసు తదితరులు పాల్గొని జాన్సన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు.



## క్యాన్సర్‌తో హెూంగార్డు మృతి


### నివాళులు అర్పించిన ఆర్ఎస్ఐ పోలీసు అధికారులు
### సంతాపం తెలియజేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్
### అంత్యక్రియల ఖర్చుల కోసం రూ. 10 వేలు ఆర్థిక సాయం





**అనంతపురం ఆగస్టు 08 నవభూమి** :అనంతపురం జిల్లా పోలీస్ ఎం టి సెక్షన్ విభాగంలో తాడిపత్రి రూరల్ పిఎస్ నందు డ్రైవర్ గా పనిచేస్తున్న హెూంగార్డు నాగరాజు క్యాన్సర్ తో హాస్పిటల్లో చికిత్స పొందుతూ చనిపోయాడు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంతాపం వ్యక్తం చేయడంతో పాటు అంత్యక్రియల ఖర్చుల కోసం రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించారు. తాడిపత్రి లో ఉంచిన మృతదేహాన్ని ఆర్ ఎస్ ఐ జాఫర్ ఏ ఆర్ ఎస్ ఐ నాగేశ్వరరావు పి ఎల్ సి నారాయణస్వామితో పాటి తోటి హెూంగార్డ్స్ సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించారు.

## జిల్లాలో 76 ఓపెన్ డ్రింకింగ్ కేసులు.. 44 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు



**అనంతపురం ఆగస్టు 08 నవభూమి** :జిల్లాలో పోలీసులు 76 ఓపెన్ డ్రింకింగ్ కేసులు... 44 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు... బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేస్తూ ఆయా పోలీసులు స్పెషల్ డ్రైవ్ కొనసాగిస్తున్నారన్నారు. గడచిన 24 గంటల్లో రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై 626 ఎం.వి కేసుల నమోదు గడచిన 24 గంటల్లో రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై జిల్లాలో 626 ఎం.వి కేసుల నమోదు చేశారు. రూ.2,27,046/– ఫైన్స్ వేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న 42 పోలీసు స్టేషన్ల పరిధిల్లో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ చేపట్టారు. రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించండి రోడ్డు భద్రతా నిబంధలలో భాగంగా... వాహన చోదకుల వద్ద డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్ ... ఫోర్ వీలర్ డ్రైవర్లు సీటు బెల్టు ధరించాలి. ఓవర్లోడ్ తో వెళ్లరాదు. మద్యం సేవించి వాహనం నడుపరాదు. ఒన్ వేలలో వెళ్లరాదు. నో పార్కింగ్ ప్రదేశములలో పార్కింగ్ చేయరాదు. వాహనాలలో అధిక శబ్దంతో కూడిన టేపు రికార్డ్ , తదితరాలు ఉపయోగించరాదు. అధిక వేగంతో వెళ్లరాదు. నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయరాదు. ద్విచక్ర వాహనాలపై ఇద్దరుకు మించి ప్రయాణించరాదు. ముఖ్యంగా... ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులను తీసుకెళ్లరాదు. వాహనం నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడరాదు. మలుపులు తిరిగేటప్పుడు తప్పనిసరిగా సిగ్నల్ ఇవ్వవలెను. లి జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ – 100/112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీగారు విజ్ఞప్తి చేశారు.

## నేడువిద్యుత్ సరఫరా అంతరాయం



**కోసిగి.ఆగస్టు 8 (నవభూమి):** కోసిగి తోపాటు మండల పరిధిలోని గ్రామాలలో నేడు అనగాశనివారం నాడు 33/11 కెవి సబ్–స్టేషన్లు, విద్యుత్ లైన్లు మరియు ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ కార్యకలాపాలు చేస్తున్నారు. అందువల్ల, కోసిగి మండలం లోని అన్ని గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ ఏ ఈ వీరేశ్ తెలిపారు. కావున కోసిగి మండల వినియోగదారులందరూ సహకరించాలని ఆయన కోరుతున్నారు. అసౌకర్యానికి చాలా చింతిస్తున్నామని తెలిపారు

## సజ్జల గుడ్డం సమీపంలో రెండు బైకుల ఢీ..ముగ్గురికి గాయాలు



**కోసిగి.ఆగస్టు 8 ( నవభూమి):** కోసిగి మండలం పరిధిలోని సజ్జల గుడ్డం గ్రామ సమీపంలో శుక్రవారంనాడు రెండు బైకులు ఢీ కొన్న సంఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. వివరాలు పరిశీలిస్తే కోసిగి మండలం పరిధిలోని చిన్న బొంపల్లి గ్రామానికి చెందిన కొలిమి లక్ష్మి, కొలిమి మల్లికార్జున దంపతుల కుమార్తె పవిత్ర ను ఐరన్ గల్లు గ్రామానికి ఇచ్చి వివాహం చేశారు..అయితే పవిత్రకు కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగా లేక పోవడంతో పవిత్ర తల్లిదండ్రుల కు సమాచారం పంపింది. దీంతో తల్లిదండ్రులు లక్ష్మి, మల్లి కార్జున లు ఐరన్ గల్లు గ్రామానికి వెళ్లి పవిత్రను కోసిగి కి తీసుకువచ్చి చికిత్స చేయించి తిరిగి ఒకే మోటర్ సైకిల్ పై ఐరన్ గల్లు గ్రామానికి బయలు దేరారు. అయితే సజ్జల గుడ్డం గ్రామం దగ్గర ఎదురుగా జంపాపురం వైపు నుండి వస్తున్న మోటర్ సైకిల్ ఢీకొనడంతో మల్లి కార్జున కు కాలువిరుగగా, భార్య లక్ష్మి కి బిడ్డ పవిత్రకు గాయాలు కావడం జరిగింది. అటుగా వెళుతున్న వారు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వవడంతో చికిత్స చేసి అదోనికి తరలించారు.

నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
శనివారం
09, ఆగస్టు,2025

## ఎమ్మెల్యే దగ్గుపాటిపై దుష్ప్రచారం చేయకండి



**అనంతపురం ఆగస్టు 08 నవభూమి :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై కొందరు వ్యక్తులు ఉద్దేశ్యపూర్వకంగా దుష్ప్రచారం చేయిస్తున్నారని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్బన్ టీడీపీ కార్యాలయం తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహలు టీడీపీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యేకి ఎలాంటి సంబంధం లేని విషయాల్లో ఆయన పేరు వాడుతూ గత కొన్ని రోజులుగా రాజకీయ కుట్రలు చేస్తున్నారన్నారు. నిన్నటి రోజున ఓ మహిళ తమ స్థలం వివాదంలో ఎమ్మెల్యేతో పాటు ఆయన బంధువుల పేర్లు చెప్పడం సరైంది కాదన్నారు. ఆమెకు అధికారులు ఎవరూ న్యాయం చేయకపోతే ఎమ్మెల్యే వద్దకు వచ్చి ఉంటే దానిపై కచ్చితంగా స్పందించేవారన్నారు. కానీ ఎవరో సబ్ రిజిస్ట్రార్ చెప్పారని ఎమ్మెల్యే, ఆయన వర్గీయుల పేర్లు ఎలా చెబుతారన్నారు. తన పేరు చెప్పి బెదిరిస్తే నా దృష్టి తీసుకురావాలని.. ఇప్పటికే ఎమ్మెల్యే దగ్గుపాటి చాలా వేదికలపై చెప్పారని గుర్తు చేశారు. ఒకవేళ సబ్ రిజిస్ట్రార్ అలా చెప్పి ఉంటే ఎందుకు ఎమ్మెల్యే వద్దకు రాలేదని.. లేదా పార్టీ పెద్దలకు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఆమె వెనుక కొందరు వ్యక్తులు ఉండి.. ఇలాంటి మాటలు మాట్లాడించారన్నారు. పోలీసులు వెంటనే ఆమెను విచారించి..దీని వెనుక ఎవరున్నారో బయటపెట్టాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఇన్ని రోజులుగా ఇలాంటి దుష్ప్రచారం చేయిస్తూనే ఉన్నారని.. ఇక మీదట ఇలాంటి వాటిని ఉపేక్షించమన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈడిగ నాగభూషణం, రూపనగుడి రవి రాయల్, జయరాం నాయక్, కంటాదేవి, సుంకన్న, చందు, తదితరులు పాల్గొన్నారు.

## సోదరీమణులకు రాఖీపౌర్ణమి శుభాకాంక్షలు

### మాజీ ఎమ్మెల్యే విక్రం రెడ్డి



**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 8:**సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతిరూపంగా జరుపుకునే అపురూపమైన వేడుక రాఖీ పండుగ... యావత్ సమాజంలో సోదర భావాన్ని పెంపొందించే సంప్రదాయ పండుగ, భారతీయ కుటుంబ వ్యవస్థ గొప్పదనాన్ని చాటే ఆత్మీయ పండుగ రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.రక్షాబంధన్ స్ఫూర్తిగా సమాజంలోని ప్రతి ఆడపడుచుకు రక్షణగా నిలిచేందుకు, ఆమె గౌరవాన్ని కాపాడేందుకు మనందరం సంకల్పిద్దా మన్నారు. ప్రతి ఆడబిడ్డ ఆత్మవిశ్వాసంతో ఆర్థిక స్వావలంబనతో అన్ని రంగాలలో ఎదగాలని మనసారా కోరుకుంటూ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైల్వే ట్రాఫిక్ నివారణకు ఓవర్ బ్రిడ్జిలు కావాలి



**ఏలూరు, నవభూమి:-**ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో రైల్వే ట్రాక్స్ వద్ద ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం అవసరమని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా రైల్వే మంత్రిని గురువారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వివరిస్తూ నియోజకవర్గ పరిధిలో 12 ముఖ్యమైన ప్రధాన రైల్వే లెవెల్ క్రాసింగ్‌లున్నాయని, ఇవి అప్‌ల్యాండ్, డెల్టాను కలుపుతూ ఉ న్నందున భారీగా ట్రాఫిక్ ఝామ్‌కు కారణం అవుతున్నాయన్నారు. భీమడో లు లెవెల్ క్రాసింగ్, కైకరం, చేబ్రోలు, ఉంగుటూరు, పవర్‌పేట, పంగిడిగూ డెం, సీతం పేట, పూళ్ల, బాదంపూడి వద్ద ఆర్‌వోబీలు అవసరమని, వట్లూరు రైల్వేగేటు వద్ద అండర్ పాస్ నిర్మాణానికి సంబంధించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇవే కాకుండా నాలుగు ప్రధాన లెవెల్ క్రాసింగ్‌లు ఆటపాక- వరాహ పట్నం, వదర్లపాడు బ్రాంచ్, పల్లెవాడ%-%రామవరం బ్రాంచ్, కొక్కిర్లపాడు రైస్‌మిల్లు లెవెల్ క్రాసింగ్ వద్ద ఉన్న సమస్యలను మంత్రి వైష్ణవ్‌కు వివరిం చారు. వీటిని ప్రాధాన్యతా క్రమంలో అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు వేగంగా చర్యలు తీసుకుంటామని మంత్రి ఎంపీకి హామీ ఇచ్చారు.తప్పుడు ప్రచార వ్యాప్తికి తీసుకున్న చర్యలేవి : ఎంపీ పుట్టా తప్పుడు సమాచార వ్యాప్తి, నియంత్రణ కోసం కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందని పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా ఏలూ రు ఎంపీ పుట్టా మహేశ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర, సమాచార, ప్రసార మంత్రి డాక్టర్ మురుగన్ లిఖితపూర్వక సమాచారాన్ని అందించారు. ప్రింట్ మీడియా, టీవీ, డిజిటల్ మీడియాలకు నిబంధనలు ఉన్నాయని మంత్రి వెల్లడించారు.

## తురకా కిషోర్‌ను తక్షణమే విడుదల చేయండి: హైకోర్టు



**అమరావతి, నవభూమి:-** వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన అనుచరుడు, మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ తురకా కిషోర్‌ను తక్షణమే విడుదల చేయాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. అతడి విడుదలపై కోర్టు ఇచ్చే తుది తీర్పునకు లోబడి ఉంటుందని వెల్లడించింది. కిషోర్ అరెస్ట్ విషయంలో పోలీసులు చట్ట నిబంధనలు ఉల్లంఘించారని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే మేజిస్ట్రేట్ మైండ్ అప్లై చేయలేదని ప్రాథమికంగా అభిప్రాయపడుతున్నామంటూ హైకోర్టు ధర్మాసనం కాస్తా ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలోనే తురకా కిషోర్ విడుదలకు ఆదేశాలు ఇస్తున్నామని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని ఈ సందర్భంగా ప్రాసిక్యూషన్‌ను ఆదేశించింది.మరోవైపు తురకా కిషోర్‌కు ఇటీవల అన్ని కేసుల్లో బెయిల్ లభించింది. దీంతో గుంటూరు జిల్లా జైలు నుంచి విడుదలయ్యారు. అయితే ఆ వెంటనే మరో కేసులో అతడిని రెంటచింతల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో కిషోర్‌ను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారంటూ పోలీస్ వాహనం ఎదుట తురకా కిషోర్ కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో వారిని పక్కకు నెట్టి.. తురకా కిషోర్‌ను రెంటచింతల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అనంతరం అతడిని జైలుకు తరలించారు. కిషోర్‌పై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. గత స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా టీడీపీకి చెందిన పలువురు నేతలు మాచర్లలో పర్యటించారు. ఈ సందర్భంగా వారి వాహనంపై తురకా కిషోర్ కర్రతో దాడి చేశారు. అనంతరం అతడిపై పలు కేసులు నమోదవుతున్నాయి. దీంతో గత కొద్ది నెలలుగా అతడు జైలులో ఉన్న సంగతి తెలిసిందే.

## ఒడిశా టు మహారాష్ట్ర



**ఇచ్ఛాపురం, నవభూమి:-**ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా నుంచి మహారాష్ట్రలోని హింగోళి జిల్లాకు తరలిస్తున్న గం జాయిని పోలీసు లు పట్టుకున్నారు. ఈ మేరకు కాశీబుగ్గ డీఎస్పీ వెంకట అప్పారావు గురువారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. హింగోలి జి ల్లా అసొలా టర్ఫీ ఔండా గ్రామానికి చెందిన విశాల్ రమేష్ కీర్తనే ఆర్థిక పరిస్థి తి బాగులేకపోవడంతో గంజాయి వ్యాపారం చేసే వరుసకు అన్నయ్య అయిన గణపత్ కీర్తనేను కలిశాడు. దీంతో ఒడిశా నుంచి గంజాయి తెస్తే కిలోకి రూ.1000 ఇస్తానని చెప్పాడు. ఇందుకు విశాల్ రమేష్ ఒప్పుకున్నాడు. అయితే ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా ప్రాంతానికి చెందిన జిత్తును గురువారం కలిసి 10.18 కిలోల గంజాయిని కొనుగోలు చేశాడు. దీనిని బస్సులో ఇచ్ఛాపురం చేరుకు న్నాడు. అక్కడ నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్తుండగా ఎం.తోటూరు రైల్వే ఎల్‌సీ గేటు వద్ద రూరల్ ఎస్ఐ శ్రీనివాసరావు తనిఖీలు చేయగా గంజాయి ప్యాకెట్లు బయ టపడ్డాయి. దీంతో వాటిని సీజ్ చేసి విశాల్ రమేష్ కీర్తనేను అరెస్టు చేసి రిమాం డ్‌కు తరలించామని డీఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో సీఐ మీసాల చిన్నమ నాయుడు, రూరల్ ఎస్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### జిల్లాల పేర్లు మార్పులో అమర జవాన్ల పేర్లను కూడా

# పరిగణనలోకి తీసుకోవాలి

- ◆ మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు



**బాపట్ల - నవభూమి :** జిల్లాల పేర్లు మార్పులో అమర జవాన్ల పేర్లను కూడా పరిగణనలోకి తీసుకోవాలని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన, జిల్లాలకు పేర్లు కూడా మార్చుటకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక కమిటీని వేసి, నెల రోజులలో పూర్తి చేయాలని ఆదేశాలు ఇవ్వటం సంతోష దాయకం అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయాన్ని మాజీ సైనికుల తరపున స్వాగతిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు.అయితే, జిల్లాలకు పేర్లు ఖరారు చేసే క్రమంలో దేశం కోసం పోరాడుతూ, దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన అమర జవాన్ల పేర్లను కూడా పరిగణనలోకి తీసుకోవాలి అని సూచించారు. సైనికులు వివిధ రకాల యుద్ధాలలో కానీ లేక శత్రువులతో కానీ పోరాడుతూ అసువులు బాసిన సమయాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మ ఆయా స్థానిక ప్రజాప్రతినిధులు గౌరవ వందనాలు చేయటం గర్వించదగిన విషయం అని కొనియాడారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర సైనికుల పేర్లను జిల్లాలకు పెట్టడం వలన దేశానికే ఆదర్శంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిలుస్తుంది అనటంలో ఎలాంటి సందేహమే లేదు అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు నొక్కి వక్కాణించారు. అమర జవాన్ల పేర్లు జిల్లాలకు పెట్టడానికి రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలి అని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్ని రాజకీయ పార్టీల నాయకులను విజ్ఞప్తి చేశారు,జిల్లాల పేర్లు మార్పులో అమర వీరుల పేర్లు పరిగణనలోకి తీసుకోవాలి అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున ముఖ్యమంత్రి తో పాటు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, జిల్లాల పేర్లు మార్పు కమిటి సభ్యులు, చీఫ్ సెక్రెటరీ లను రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు కోరారు.సమావేశంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, రాష్ట్ర కమిటి సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు అబ్దుల్ రజాక్, తాడివాక రుక్మధర రావు మొదలగు వారు పాల్గొన్నారు.

### శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం..వైభవంగా 17వ హర్షిక

# కుంభాభిషేక మహోత్సవాలు





**నెల్లూరు,ఆగస్టు 8,(నవభూమి)::**నెల్లూరు నగరంలోని కోదండరామ పురంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రతి సంవత్సరం వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నామని... ఈ సంవత్సరం 17వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం 17వ 17వ హర్షిక కుంభాభిషేక మహోత్సవములు వైభవంగా నిర్వహిస్తున్నామని ఉభయకర్తలు కాటేపల్లి వెంకట రమణయ్య,సరిత దంపతులు తెలియజేశారు.శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం 17వ వార్షిక కుంభాభిషేక మహోత్సవాము సందర్భంగా ఉభయకర్తలు కాటేపల్లి వెంకట రమణయ్య,సరిత దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారి దేవస్థానానికి ప్రత్యేకంగా పూలాలంకరణ చేసి.. ప్రత్యేక పూజలు నిర్వహించి... భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఉభయకర్త కాటేపల్లి వెంకటరమణయ్య మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని కోదండ రామపురంలో శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ప్రతిష్ట చేసినప్పటి నుంచి.. తన కుటుంబ సభ్యులు అందరూ కలిసి వార్షికోత్సవాలను వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ వార్షికోత్సవాలు ఆగస్టు 8,9,10వ తేదీలలో మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని.. 17వ వార్షికోత్సవం సందర్భంగా మొదటి రోజు గోపూజ,సంకల్పం,గణపతి పూజ, పుణ్యాహవాచనం, మాతృక పూజ, అమ్మవారి అభిషేకం, వరలక్ష్మీ వ్రతం,సామూహిక కుంకుమార్చన,బోనాల ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించి.. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశామన్నారు.ఆగస్టు 9వ తేదీన కళాస్థాపన, మంద పారదనాలు,అగ్నిప్రతిష్ట, గణపతి హెూమము,అమ్మ వారికి అభిషేకం,చండీ యోగం,విశేష హెూమములు, మహాలక్ష్మి యోగము నిర్వహించడం జరుగుతుందని.. అలాగే ఆగస్టు 10వ తేదీన అమ్మవారికి విశేషాభిషేకం,శాంతి పౌష్టిక హెూమములు,ప్రాయశ్చిత్తహెూమము,మహా పూర్ణాహుతి,మహా కుంభాభిషేకము,బలిహరణ, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి కళ్యాణము మేలతాళాలతో వైభవంగా నిర్వహించడం జరుగుతుందని.. పై పూజా కార్యక్రమాల్లో వందలాది మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి.. అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్ పత్తి నరసింహం,దేవస్థానం కమిటీ సభ్యులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు

### సీజనల్ వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో

# బాపట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి


- ◆ డెంగ్యూకు చెక్ పెట్టేందుకు బాపట్ల యంత్రాంగం సిద్ధం
- ◆ ప్రజలు జ్వరం వస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి
- ◆ ప్రతి గ్రామంలో ఫాగ్గింగ్ తప్పనిసరి
- ◆ అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి





**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లాలో సీజనల్ వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో బాపట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. శుక్రవారం జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నిర్వహణ చర్యలను సమీక్షించారు. ఇప్పటివరకు జిల్లాలో 18 డెంగ్యూకేసులు నమోదయ్యాయని తెలిపారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటోందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ప్రతి గ్రామంలో ఫాగ్గింగ్ తప్పనిసరిగా నిర్వహించాలని, వారంలో ఒక రోజు 'డ్రై డే'గా పాటించి నీటి నిల్వలను తొలగించాలన్నారు. ఫీవర్ సర్వేలు నిరంతరంగా కొనసాగించాలన్నారు. వాటర్ ట్యాంకుల్లో గాంబూషియా చేపలు వదలడం ద్వారా దోమల వృద్ధిని నియంత్రించవచ్చని చెప్పారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు, ఐవి ఫ్లూయిడ్లు, మంచాలు ముందస్తుగా సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఆర్ ఎం పి లు ప్రాథమిక చికిత్సకే పరిమితమవ్వాలని హెచ్చరించారు.సంక్షేమ హాస్టళ్లలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్య బాధ్యత వార్డెన్లపై ఉండాలని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది ప్రతి డెంగ్యూకేసును ఖచ్చితంగా నివేదించాలని, సమయానికి సమాచారం అందితే మెరుగైన చికిత్స కల్పించగలమన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించాలని సూచించారు. తాగే నీటికి మూతలు వేయాలని, ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని కోరారు. ప్రజల ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందన్న హామీ ఇచ్చారు. సెలవు దినాలలోను అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పంచాయతీల్లో పారిశుధ్యంపై మానిటరింగ్ పెంచాలని డీపీఓను, హాట్‌స్పాట్ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని డీఎంహెచ్‌ఓకు సూచించారు. తాగే నీటి ట్యాంకుల శుభ్రతపై చర్యలు తీసుకోవాలని అది ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులకు, పాఠశాలల్లో డెంగ్యూపై అవగాహన తరగతులు నిర్వహించాలంటూ విద్యాశాఖను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకరరావు, ఆర్ డబ్ల్యు ఎస్8 ఎస్.ఈ. అన్నంతరాజు, జిల్లా వ్యవసాయాధికారి సుబ్రహ్మణ్యం, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం



**ద్వారకాతిరుమల,నవభూమి:-**ప్రముఖ క్షేత్రం చిన్నతిరుమ లేశుని ఆలయంలో శ్రీవారి దివ్య పవిత్రోత్సవాలు గురువారం రాత్రి వైభ వంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు వేదమంత్రోచ్ఛరణల నడుమ అంకురార్పణ కార్యక్రమాన్ని ఆలయ యాగశాలలో జరిపి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ముందుగా అర్చకులు యాగశాల వద్ద శ్రీవారు, అమ్మవార్ల మూర్తులను ఉంచి అలంకరించారు. ఆలయ ఆవరణకు పుట్ట మన్నును తెచ్చి సిద్ధంగా ఉంచిన పాలికల్లో ఉంచారు. అక్కడ పవిత్రాలను ఉంచి పూజలు చేశారు. ఆ తరువాత మేళతాళాలు, మంగళవాయిద్యాలు, అర్చకుల వేదమంత్రోచ్ఛరణల నడుమ నవధాన్యాలను పాలికల్లో పోశారు. దీంతో అంకురార్పణ ముగిసింది. అనంతరం మండపారాధన నిర్వహించారు. ఆలయంలో ఏడాదిపొడవునా తెలిసి. తెలియక జరిగిన తప్పుల ప్రాయఃచిత్తం నిమిత్తం ఈ పవిత్రోత్సవాలను నిర్వహించడం పరిపాటి. శుక్రవారం ఆలయంలో పవిత్రాధివాసం నిర్వహిస్తామని అర్చకులు తెలిపారు.

## ఆక్రమణల చెరలో..

**చింతలపూడి, నవభూమి:-:**చింతలపూడి నగర పంచాయతీగా మారినా హిందూ శ్మశాన వాటికల సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఉన్న శ్మశాన వాటిక స్థలాలు ఆక్రమణల చెరలో ఉన్నాయి. వీటిని అధి కారులు పట్టించుకోవడంలేదు. స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి తాము సహకరిస్తామని చెప్పినా చేయూతనివ్వడంలేదు. ఫలితంగా మృతదేహాలను మరుభూమికి తరలిస్తున్న వారి బాధలు వర్ణణాతీతం. నగర పంచాయతీలో హిందూవులకు మూడుచోట్ల శ్మశాన స్థలాలు ఉన్నాయి. ఇవి చాలా వరకు ఆక్రమణల చెరలో ఉన్నాయి. సాయిరాం గుడి సమీపంలో ఉన్న శ్మశాన స్థలం ఎకరం 60 సెంట్లు గతంలో ఉండగా పట్టణం పెరిగిన కొద్ది ఆక్రమణకు గురికావడంతో కేవలం కొద్ది స్థలం మాత్రమే మిగిలింది. అక్కడ కనీసం నీటి సౌకర్యం లేదు. ఫైర్‌స్టేషన్ వెనుకవైపు భాగంలో ఉన్న శ్మశాన భూమి స్థలం పూర్తిగా ఆక్రమించబడింది. కనీసం మృతదేహాలకు దహనక్రియలు కూడా చేయడం లేదు. కాంతంపాలెం రోడ్డులోని శ్మశాన వాటికలో మానవత స్వచ్ఛంద సంస్థ రూ.ఆరు లక్షల వ్యయంతో కొన్ని సౌకర్యాలు కల్పించింది. దీనికి చెరువు ఆధారంగా ఉండడంతో నీటి సమస్యకు చెరువులో నీరు ఉన్నంత వరకు ఇబ్బందిలేదు. అయితే వర్షాకాలం వస్తే ఈ శ్మశాన వాటికకు వెళ్లాలంటే దారిలేక ఇబ్బంది పడుతున్నారు. శ్మశానవాటికలు ఆక్రమణలకు గురైనా అధికారులు పట్టించుకోవడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. శ్మశాన వాటికల అభివృద్ధికి ఉపాధి నిధులు వినియోగించుకునే అవకాశం ఉన్నా అధికారు లు దీనిపై దృష్టి పెట్టకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. హిందూ స్మశాన స్థలాల్లో ఆక్రమణలు తొలగించాలని, సౌకర్యాలు కల్పించాలని ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో స్వచ్ఛంద సంస్థలు పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేదు.ఆక్రమణలు తొలగిస్తే అభివృద్ధి చేస్తాం పట్టణంలోని హిందూ శ్మశాన స్థలాల్లో ఆక్రమణలు అధికారులు తొలగించి అప్పగిస్తే దాతల సహకారంతో అభివృద్ధి చేస్తాం. అందుకు అధికారులు చేయూతనివ్వాలి. కాని పలుమార్లు మేము విజ్ఞప్తులు చేసినా ఎందుకనో అధి కారులు మౌనం వహిస్తున్నారు. ప్రజల సమస్య పరిష్కారం కోసం ముందుకు రావాలి.

## చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం:ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, నవభూమి:-** చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళామందిర్ గురువారం జరిగిన చేనేత దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు నేతన్న భరోసాను రూ.24వేల నుంచి రూ.25 వేలకు పెంచారని, మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. చేనేత వస్త్రాలు ఇ కామర్స్ ద్వారా అమ్మేందుకు, నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. ఈసందర్భంగా పలువురు చేనేత కార్మికులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ రమేష్ కృష్ణ, హ్యాండ్లూమ్స్ ఏడీ టి.జనార్దన్ రావు, రెడ్ క్రాస్ సెక్రటరీ జగ న్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.గాంధీతోనే చేనేతకు ప్రాచుర్యం పొందూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): జాతిపిత మహాత్మాగాంధీతోనే చేనేత, ఖాదీవ స్త్రాలకు దేశంలో ప్రాచుర్యం లభించిందని ఎస్ఐ వి.సత్యనారాయణ, డీటీ శ్రీధర్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సంద ర్భంగా గురువారం ఖాదీ వస్త్రాలయం సంస్థ సీనియర్ చేనేత కార్మికునికి నిర్వహించిన సన్మానం, గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం చేనేత కార్మికుడు చందన అప్పారావును దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖాదీ వస్త్రాలయం అధినేతలు బి.ప్రతాప్, బి. కృష్ణారావు, జామి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం సాయుధ పోరాటం ప్రత్యేకం

**పలాస నవభూమి:-** దేశం లో సాయుధ పోరాటాలు ఎన్ని జరిగినా శ్రీకాకుళం విప్లవ సాయుధ పోరాటానికి ఓ ప్రత్యేకత ఉందని విప్లవ రచయితల సంఘరాష్ట్ర అధ్యక్షుడు అరస వెల్లి కృష్ణ అన్నారు. అటు పోరాటం, ఇటు జము కుల కళ ద్వారా కవి సుబ్బారావుపాణిగ్రాహి ప్రజలను చైతన్యపర్చారని, ఆయన పోరాటానికి సు రేఖపాణిగ్రాహి బాసటగా నిలిచి చిరస్మరణీయురా లయ్యారని అన్నారు. పలాస మండలం బొడ్డపాడు అమరవీరుల స్మారక మందిరంలో గురువారం సుబ్బారావుపాణిగ్రాహి సతీమ ణి సురేఖపాణిగ్రాహి సంతా పసభ నిర్వహించారు. ముఖ్య వక్తగా హాజరైన కృష్ణ మాట్లా డుతూ.. సుబ్బారావు పాణిగ్రాహి పోరాటంలో అమరుడయ్యారని, ఆయన ఆశయాలను సురేఖ పాణిగ్రాహి ముందుకు తీసుకెళ్లారని అన్నారు. ప్ర స్తుతం మధ్యభారతంలో సహజ సంపదను కొల్లగొట్టేందుకు కేంద్రం యత్నిస్తోందని, ఆపరేషన్ కగార్ పేరిట అమాయకులైన ఆదివాసీలపై యు ద్ధం సాగిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో అమరుల బంధుమిత్రుల సంఘం జిల్లా సభ్యుడు తామాడ త్రిలోచనరావు, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ నాయకలు మద్దిల మల్లేశ్వరరావు, అరుణోదయ సాంస్కృతిక కళామండలి నాయకులు సన్నశెట్టి రాజశేఖర్, రైతుకూలీ సంఘ నాయకులు వర్మ, సీపీఐఎంఎల్ లిబరేషన్ రాష్ట్రకమిటీ సభ్యుడు హరనాథ్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు వంకల మాధవరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అరు?ణోదయ సంఘ సభ్యులు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.



## వేదాలు అతిప్రాచీన విజ్ఞాన సంపదలు



**గణపవరం, నవభూమి:-** భారతదేశ సంపద వేదాలని, ఇవి అతిప్రాచీన విజ్ఞాన సంపదలని పలువురు వేదపండితులు అన్నారు. గణపవరం మండలం సరిపల్లె సత్యాభివర్ధక నిలయంలోని టీటీడీ కల్యాణ మండపంలో 105వ వేదశాస్త్ర పరిషత్ కార్యక్రమాలు గురువారం వేదమంత్రాల ఘోషతో ప్రారంభమయ్యాయి. మూడురోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో దేశ నలుమూలల నుంచి వేద విద్యార్థులు వేద పరీక్షల్లో పాల్గొంటున్నారు. తొలిరోజు గురువారం జరిగిన పరీక్షలు పరీక్షాధికారుల ఆధ్వర్యంలో ప్రారంభమ య్యాయి. ఆఖరి రోజు 9వ తేదీన వేదశాస్త్ర సభ నిర్వహిస్తారు. వేద పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు టీటీడీ వారు జారీ చేసిన యోగ్యతాపత్రాలు అందజేస్తారు. ఈ కార్యక్రమం స్థానిక గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో గత 31 ఏళ్ల నుంచి టీటీడీ వారి సహకారంతో భోజన, వసతి తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో పాల్గొనేందుకు టీటీడీ ఎస్వీ యూనివర్సిటీ నుంచి రాజస్థాన్, బిహార్, మహారాష్ట్ర, తమిళనాడు, కంచి, కర్ణాటక, తెలంగాణ ఉభయరాష్ట్రాల నుంచి విద్యార్థులు పరీక్షల్లో పాల్గొన్నారు. దేశంలోని 48 వేదపాఠశాలల్లో సరిపల్లెలోని వేదపాఠశాలకు ప్రథమ స్థానం దక్కింది. 150 మంది వేదవిద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొంటున్నారు. నిత్యం వేదమంత్రాల ఘోషతో భగవన్నామస్మరణతో, హోమాలు, నిత్యాన్నదానాలతో పునీతమయ్యే పవిత్రభూమి ఈ సరిపల్లె గ్రామంలోని సంఖ్యార్థివర్ధక నిలయంలో గత 105 ఏళ్ల నుంచి ఇక్కడకు ప్రతీఏటా వస్తున్న వేదపండితులు వారి మనోభావాలు ఆంధ్రజ్యోతికి వివరించారు.

## విజయవాడలో భూమాయ:కలెక్టర్ ఆదేశాలతో విచారణ మొదలు



**విజయవాడ నవభూమి:-** జాతీయ రహదారి-16 విస్తరణలో భాగంగా విజయవాడ పశ్చిమ బైపాస్ కోసం విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో సేకరించిన భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ఓ వ్యక్తి తలపెట్టిన ప్రయత్నానికి రెవెన్యూ అధికారులు బ్రేక్ వేశారు. జాతీయ రహదారి నిమిత్తం సేకరించిన భూమికి రిజిస్ట్రేషన్ చేయొద్దని కోరుతూ నున్న సబ్ రూరల్ తహసీల్దార్ సుగుణ లేఖ రాశారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే...కథ ఇది..విజయవాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని విజయవాడ రూరల్ మండలం అంబాపురంలోని ఎల్పీఎం నెంబర్ 629 (పాత సర్వే నెంబర్ 14/1ఎఫ్3) భూమికి సంబంధించిన వివాదమిది. ఈ సర్వే నెంబర్లోని 3సెంట్ల స్థలాన్ని తనదిగా చెప్పుకొంటున్న చాగంటి లక్ష్మారెడ్డి విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారు. సర్వే నెంబర్ 14/1ఎఫ్2 సీలోని 1012 చదరపు మీటర్ల (0.25 ఎకరాలు) భూమిని ఇప్పటికే విజయవాడ పశ్చిమ బైపాస్ కోసం తీసుకున్నారు. జిల్లా రెవెన్యూ యంత్రాంగం అవార్డు నెంబర్ 12/2013 ద్వారా 47.88 కిలోమీటర్ల వరకు భూమిని సేకరించగా, అందులో అంబాపురం గ్రామంలో మొత్తం 49 సర్వే నెంబర్ల పరిధిలో 1,13,274 చదరపు మీటర్ల స్థలాన్ని తీసుకుంది.ఇందులో భాగంగా చాగంటి లక్ష్మారెడ్డికి సంబంధించిన 1,012 చదరపు మీటర్ల స్థలాన్ని సేకరించినట్టు రెవెన్యూ యంత్రాంగం తన అవార్డు కాపీలో పేర్కొంది. దీనిని బట్టి చూస్తే లక్ష్మారెడ్డికి 3 సెంట్ల స్థలం ఉండే అవకాశం లేదు. తనకున్న పాతిక సెంట్లను తీసుకున్నపుడు ఆయనకు 3 సెంట్లు ఎలా మిగులుతుందనేది ప్రశ్నార్థకంగా మారింది. భూమి సేకరణ అనంతరం 2013, నవంబరు 4 నాటికి చాగంటి లక్ష్మారెడ్డికి ఎల్పీఎం నెంబర్ 629లో ఏ విధమైన భూమి లేదని, ఇప్పుడు అదే సర్వే నెంబరు (రీ సర్వే ఎల్పీఎం నెంబర్ 629) 3 సెంట్ల భూమి ఉందంటూ టైటిల్ లేకుండా విక్రయించటానికి ప్రయత్నిస్తున్నాడని తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ భూమిని పశ్చిమ బైపాస్ కోసం తీసుకున్నారు కాబట్టి.. రిజిస్ట్రేషన్ ప్రక్రియను తక్షణం నిలిపివేయాల్సిందిగా సూచించారు.రీ సర్వేలో మాయ ఇటీవల జరిగిన రీ సర్వేలో లక్ష్మారెడ్డికి 3 సెంట్లు ఉన్నట్లు రికార్డులకెక్కింది. ఇది ఎవరు చేశారన్నది తేలాల్సి ఉంది. దీనిని అడ్డం పెట్టుకుని లక్ష్మారెడ్డి ఈ స్థలాన్ని వేరొకరికి విక్రయానికి పెట్టారు. దీనికోసం నున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌కు పూనుకున్నారు. రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయి పరిశీలన జరిపాక, ఈ స్థలం లేదని తెలిసింది. దీనిపై అంతర్గత విచారణకు తహసీల్దార్ ఆదేశించటంతో పాటు నున్న సబ్ రిజిస్ట్రారు లేఖ రాశారు.

## లక్ష్యం.. 'నీరు'గారుతోంది



**శ్రీకాకుళం నవభూమి:-** ప్రజల దాహార్తిని తీర్చాల్సిన గ్రామీణ నీటిసరఫరా విభాగం నిద్రావస్థలో ఉంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి. కానీ, జిల్లాలో గ్రామీణ నీటిసరఫరా విభాగం పనితీరు నానాటికీ తీసికట్టుగా మారుతోంది. జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ తాగునీటి కుళాయిలు వేసేందుకు ప్రభుత్వం నిధులను కేటాయించింది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు కనీసస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో పనులు సక్రమంగా సాగడం లేదు. ప్రజలకు తాగునీటి సమస్యలు తప్పడం లేదు. ఫలితంగా ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది.జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా ఏకగ్రామ పథకం కింద జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 4,885 పనులకు రూ.2,794.77కోట్ల అంచనాలు రూపొందించారు. 2020 - 2025 నాటికి కేవలం రూ.1,417కోట్లు విలువైన 1,306 పనులు మాత్రమే పూర్తి చేశారు. ఐదేళ్లలో కేవలం 27శాతం పనులు మాత్రమే పూర్తి చేయడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ఠ అని చెప్పవచ్చు. నేటికీ 1,921 పనులు ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు. 1,658 పనులు ఇంకా వివిధ దశల్లోనే ఉన్నాయి. ఉద్దానం ప్రాజెక్టు ఫేజ్-2లో భాగంగా ఒక పనిని గుర్తించారు. దీనికిగాను రూ.265కోట్లు అంచనా వేయగా, ఈ పని కనీసం ముందుకు సాగకపోవడం గమనార్హం. ఇటీవల పలు సమావేశాల్లో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా వారిలో చలనం లేకపోవడం గమనార్హం. జరిగిన పనులకు సంబంధించిన బిల్లుల్లో కమీషన్లు తీసుకోవడానికి మాత్రమే ఈ శాఖ పరిమితమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పనులు వేగవంతానికి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## ఆరు కుంకీలతో ఆపరేషన్

**బంగారుపాళ్యం, నవభూమి:-** పంటపొలాలపై దాడులు చేస్తున్న ఏనుగుల ఆట కట్టించేందుకు మరోసారి కుంకీలను అటవీప్రాంతానికి తరలించారు.గురువారం సాయంత్రం బంగారుపాళ్యం మండలంలోని కీరమంద,కొదలమడుగు అటవీ పరిసర ప్రాంతాలకు ఆరు కుంకీ ఏనుగులను తరలించారు.వీటిలో కర్ణాటక రాష్ట్రం నుంచి రప్పించిన రంజన్,దేవ,అభిమన్య,కృష్ణతో పాటు రామకుప్పం మండలం ననియాల తాండా శిబిరం నుంచి తీసుకొచ్చిన వినాయకం,జయంత్ ఏనుగులున్నాయి. కౌండిన్య అభయారణ్యంలో ఏనుగులు సంచరిస్తున్నాయన్న సమాచారంతో అటవీశాఖ అధికారులు ఈ ఆపరేషన్ మొదలుపెట్టారు.పలమనేరు సబ్ డీఎఫవో వేణుగోపాల్ ఆధ్వర్యంలో 12మంది మావటీలు,40 మంది అటవీశాఖ సిబ్బంది పాల్గొన్న ఈ ఆపరేషన్‌ను డీఎఫవో భరణి గురువారం రాత్రి కీరమంద అటవీప్రాంతానికి చేరుకుని పర్యవేక్షించారు.

### మాడుగుల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా

## ప్రమాణ స్వీకారం చేసిన పుష్పాల అప్పల రాజు

◆ మార్కెట్ కమిటీ పాలక మండలి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

**మాడుగుల ఆగస్టు 9 నవభూమి:** మాడుగుల : మాడుగుల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పుష్పాల అప్పలరాజు , వైస్ చైర్మన్ గా దాలిబోయిన రామ గోవిందరావు తో పాటు 15 మంది పాలక వర్గ సభ్యులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు.పాలక మండలి చైర్మన్ , వైస్ చైర్మన్ , సభ్యులతో కలిసి మార్కెట్ కమిటీ ఏడీ అశోక్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అప్పలరాజు కి , పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలియ జేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు , వ్యాపారులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.అలాగే ఏజెన్సీ ప్రాంతం పాడేరు నుంచి గిరిజనులు తెచ్చే పంటలకు తాటిపర్తి గ్రామ సమీపంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి , ఖచ్చితంగా సెస్ వసూళ్లు చేయాలని అన్నారు.అలాగే నియోజక వర్గం లో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తామని , వ్యాపారుల వద్ద సెస్ వసూళ్లు చేస్తేనే మార్కెట్ కమిటీ అభివృద్ధి చెందుతుందని చెప్పారు.అలాగే మార్కెట్ కమిటీ కి ప్రత్యేకంగా కార్యాలయం కోసం 65 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు.అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పాల అప్పల రాజు మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడం లో ప్రధాన పాత్ర పోషించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కి ధన్యవాదాలు తెలిపారు.అలాగే మార్కెట్ కమిటీ అభివృద్ధి విషయం లో ఖచ్చితంగా పాలక మండలి సభ్యుల సహకారం తో ముందుకు వెళ్తానని అన్నారు.అలాగే వ్యాపారుల దగ్గర నుంచి సెస్ ఖచ్చితంగా వసూలు చేస్తానని , సెస్ వసూళ్లు చేసే సమయం లో వ్యాపారుల తమకు సహకరించాలని కోరారు.అనంతరం అప్పల రాజు కు వ్యాపారులు రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర హౌసింగ్





కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు , ఎంపీపీ వెంకట రాజారాం , టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు నందారపు సన్యాసి నాయుడు , మండల కార్యదర్శి పుష్పాల రమేష్ , కింతలి పీ ఏ సి ఎస్ అధ్యక్షులు ఉండూరు దేముడు , టీడీపీ మాడుగుల పట్టణ అధ్యక్షులు పుష్పాల లక్ష్మీ నారాయణ , పట్టణ సెక్రటరీ వడ్డాది బాబు , పెద్దేరు జలాశయ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు , మాడుగుల మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గర్రెడ్డి శివాజీ , తెలుగు యువత మండల అధ్యక్షులు వడ్డీ రాజ్ కుమార్ , మాడుగుల మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి , మాడుగుల పీ ఏ సి ఎస్ అధ్యక్షులు కోట్నాల త్రినాథ్ రావు , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుట్టా గంగయ్య కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సు బోల్తా



**ముదినేపల్లి, నవభూమి:-** స్టీరింగ్ రాడ్ విరిగిపోవడంతో స్కూల్ బస్సు అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్రంగాను, పలువురికి స్వల్పంగాను గాయాలయ్యాయి. ముదినేపల్లికి చెందిన ఇండో సాక్సన్ స్కూలు బస్సు విద్యార్థులను ఎక్కించుకుని బుధవారం ఉదయం చిగురుకోట నుంచి ముదినేపల్లి బయలుదేరింది. పెదకామనపూడి సమీపంలో స్టీరింగ్ మెయిన్ రాడ్ విరిగి బస్సు అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. బస్సులోని విద్యార్థులు హాహాకారాలు చేశారు. అరుపులు, కేకలు, ఏడుపులతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. ఇది విని అటుగా వెళుతున్న వడాలికి చెందిన వీరంకి నాంచారయ్య, రాజా శివపార్వతి, మోర్త సింహాచలంతోపాటు స్థానికులు బస్సు అద్దాలు పగులకొట్టి విద్యార్థు లను, డ్రైవర్ ప్రభాకరరావును సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. వీరిలో చిగురుకోట చెందిన చంద్రిక(8), ఆమె సోదరుడు సుమంత్(7)కు తీవ్రగాయాలు కాగా, మిగిలిన వారికి స్వల్పంగాను దెబ్బలు తగిలాయి. వీరిని ముదినేపల్లి, గుడివాడ ప్రభుత్వ, స్థానిక ప్రైవేటు ఆస్పత్రు లకు తరలించారు. విషయం తెలిసిన వెంటనే కైకలూరు సీఐ రవికుమార్, ఎస్ఐ వీరభద్రరావు, పోలీసు సిబ్బంది, తల్లిదండ్రులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. చంద్రిక తండ్రి తమ్మా నరసింహారావు ఫిర్యాదు మేరకు ముదినేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 31 మంది విద్యార్థులు ఉన్నారు. ఘటనపై ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థులను కాపాడిన స్థానికులను అభినందిం చారు. టీడీపీ నియోజక వర్గ సమ న్వయ కమిటీ కన్వీనర్ వీరమల్లు నరసింహా రావు తదితరులు ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొన్నారు.స్కూలు బస్సులపై 15 కేసులు నమోదు పెదకామనపూడిలో ప్రైవేటు స్కూలు బస్సు బోల్తా ఘటనపై పోలీసు, రోడ్ ట్రాన్స్‌పోర్టు అ?థారిటీ అధికారులు అప్రమత్తమయ్యారు. రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ షేక్ కరీమ్ పర్యవేక్షణలో అధికారులు జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు విద్యా సంస్థల బస్సులపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 15 కేసులు నమోదు చేసి రూ.26 వేలు అపరాధ రుసు ము విధించారు. విద్యార్థులను తరలించే విషయంలో నిబంధనలు పాటించని విద్యా సంస్థల బస్సులను, ప్రైవేటు వాహనాలను సీజ్ చేస్తామని డీటీసీ కరీమ్ హెచ్చరించారు. ముదినేపల్లి, కలిదిండిలోని అన్ని ప్రైవేటు పాఠశాలల బస్సులను తనిఖీచేశారు. ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఆదేశాలతో కైకలూరు రూరల్ సీఐ వి.రవి కుమార్ ఆధ్వర్యంలో ఏలూరు మోటారు వెహికల్ ఇన్ స్పెక్టర్ సురేష్‌బాబు, ఎస్ఐలు వీరభద్రరావు, వి.వెంకటేశ్వ రరావు, కలిదిండి బ్రేక్ ఇన్‌స్పెక్టర్ స్వామి, బస్సుల ఫిట్‌నెస్, డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సు లను, ఇతర పత్రాల ను పరిశీలించారు.

## వైసీపీ పాలనలో పారిశ్రామికవేత్తలు పరారీ



**పెద్ద దోర్నాల, నవభూమి:-** వైసీపీ పాలనలో పారిశ్రామిక వేత్తలు పారిపోయారని, దాంతో యువతకు ఉద్యోగాలు, ఉపాధి కరువయ్యాయని టీడీ పీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అ న్నారు. స్థానిక బట్టు విద్యా సంస్థల ఆవరణలో ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో గురువారం మెగా జాబ్‌మేళాను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం గా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గతంలో వైసీపీ నేతలు ఇంజనీరింగ్ కాలేజీలకు వెళ్లి విద్యార్థులతో లెక్కలేనన్ని మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదన్నారు. అంతేకాకుండా పరిశ్రమల ఏర్పాటు కోసం వచ్చే పారిశ్రామిక వేత్తలను భయపెట్టి వారు పరారయ్యేలా చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏటా 5 లక్షల మందికి చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే 16 వేలకు పైగా మెగాడీఎస్సీని ప్రకటించారన్నారు. 11 కంపెనీల ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో 124 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. 80 మంది ఉ ద్యోగాలకు ఎంపికైనట్లు బట్టు విద్యా సం స్థల చైర్మన్ రమణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డీఈవో రమాదేవి, ఎంఈవో మస్తాన్ నాయక్, సొసైటీ అధ్యక్షుడు బట్టు సుధాకర్ రెడ్డి, కళాశాలల చైర్మన్ బట్టు రమణారెడ్డి, టీడీపీ నాయకులు షేక్ మాబు, దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య,వెచ్చా హరగోపాల్, చంటి, కే సుబ్బారెడ్డి, షేక్ మంజూర్ బాషా, ఇస్మాయిల్, మౌలాలి, జంగిలి పిచ్చయ్య పాల్గొన్నారు మీ పాలనంతా కల్తీ మద్యం,ఇసుక దోపిడీ, అవినీతి అభివృద్ధి చేతగాని మీరా ఆరోపణలు చేసేది ఎమ్మెల్యే చంద్రశేఖర్‌పై ఎరిక్షన్‌బాబు ఆగ్రహం దొంగల పార్టీ పాలనలో కల్తీ మద్యం అమ్మకాలు చేసి, వచ్చిన సొమ్ముతో నియోజవర్గంలో ఖర్చు పెట్టి గెలిచిన మీరు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రిపై విమర్శలు చేయడమేంటని టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని అమానిగుడిపాడులో పలు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే చంద్ర శేఖర్ ఆరోపణలు, విమర్శలను గూడూరి ఖండించారు. కల్తీ మద్యంతో రాష్ట్రంలో 30వేల మంది ప్రాణాలు బలిగొన్నది వైసీపీ నేతలు కాదా అన్నారు. పేదల డబ్బుతో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయి అవినీతి ఆరోపణలపై జైలుపాలైనది మీ నేత కారా అని ప్రశ్నించారు. అవినీతికి పాల్పడిన వైసీపీ నేతలు జైలులో ఉన్నదానిని మరిచి అధినేత మెప్పు కోసం ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ప్రజ లు ఊరుకోరన్నారు. మీ పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. అభివృద్ధి చేతగాని మీరు విమర్శలు చేయడం సరికాదన్నారు. తప్పుడు ఆరోపణలు చేయడం కాదు.. నిరూపించాలని ఎమ్మెల్యేకు ఎరిక్షన్‌బాబు సవాల్ విసిరారు. సమావేశంలో ఎంఎసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, పుల్లలచెరువు మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, సీనియర్ నాయకులు వేగినాటి శ్రీను, వెంగళరెడ్డి, శనగ నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, అంజయ్య, కంచర్ల సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

## కట్టించారు.. వదిలేశారు!



**హరిపురం, నవభూమి:-** పశువుల దాహార్తిని తీర్చేందుకు జిల్లాలోని పలు ప్రాంతాల్లో నీటి తొట్టెలు నిర్మించారు. నీటితొట్టెల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఉపాధిహామీ నిధులను మంజూరు చేసింది. ప్రతీ గ్రామంలో అవసరం మేరకు ఒకటి, రెండు తొట్టెలు చొప్పున నిర్మించినా.. అధికారులు వాటి నిర్వహణను గాలికొదిలేస్తున్నారు. నిధులు దుర్వినియోగం తప్ప పశువులకు చుక్క నీరందించే పరిస్థితి కనిపించటం లేదు. జిల్లాలో ఉపా?ధిహామీతోపాటు వాటర్‌షెడ్ పథకం కింద సుమారు రూ.40కోట్లతో 1,250 వరకు నీటితొట్టెలు నిర్మించారు. ఒక్కో దానికి సుమారు రూ.32వేలు చొప్పున వెచ్చించారు. ఒక్క పలాస నియోజకవర్గం పరిధిలో మందస, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లోని బహాడపల్లి, నారాయణపురం, దున్నూరు, బిన్నల, గంగువాడ, బేతాళపురం తదితర గ్రామాల్లో పదేళ్ల కిందట సుమారు 58 నీటితొట్టెలను నిర్మించారు. నేడు అవన్నీ నిరుపయోగంగా మారాయి. ఐదేళ్ల కిందట వాటర్‌షెడ్ పథకం కింద మూడు మండలాల్లో సుమారు 590 నీటితొట్టెలను నిర్మించారు. అధికారుల పర్యవేక్షణ లేక నెలరోజులకే కొన్ని శిథిలమయ్యాయి. నీటి సదుపాయంలేక మరికొన్ని దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు జేబులనింపుకొనేందుకు తప్ప వీటితో ఎటువంటి ప్రయోజనం లేదని వాపోతున్నారు. కొన్నిప్రాంతాల్లో అవసరం లేనిచోట్ల వీటిని నిర్మించారని ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి నీటితొట్టెలను వినిగించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.పశువులు లేని గ్రామాల్లో నిర్మాణం..గ్రామాల్లో నిర్మించిన నీటితొట్టెలు ఎటువంటి ప్రయోజనం లేకపోగా.. నిరుపయోగంగా మారాయి. కొన్ని గ్రామాల్లో పది పశువులు లేని వద్ద వీటిని నిర్మించటంతో వృథాగా మారాయి. మండల లచ్చయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యుడు, అంబుగాం.నీటి సదుపాయమేదీ నీటితొట్టెలు పేరుతో అధికారులు, గ్రామస్థాయి నాయకులు కాంట్రాక్టర్లుగా అవతారమెత్తి కొంతమేర నిధులు నొక్కేశారు. ప్రభుత్వం ఉన్నతాశయం నీరుగారిపోయింది. గ్రామాల్లో పదుల సంఖ్యలో ఇవి దర్శనమిస్తున్నాయి. కనీసం నిర్మించిన వాటికి నీటి సదుపాయం కల్పించి వినియోగంలోకి తీసుకురావాలి.కర్రి గోపాలకృష్ణ, సర్పంచ్, జీఆర్‌పురం.వినియోగంలోకి తెస్తాం ప్రస్తుతం సుమారు 30 నీటితొట్టెలు నిర్మాణంలో ఉన్నాయి. అన్నింటినీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి వస్తేనే బిల్లులు చెల్లిస్తాం. రైతులకు ఉపయోగకరంగా ఉండేలా ప్రభుత్వం వీటిని నిర్మిస్తోంది. అన్నింటినీ పరిశీలించి నీటి సదుపాయం కల్పించి వినియోగంలోకి తెచ్చేలా చూస్తాం.

## గిరిజనులకు సాగు పట్టాలివ్వాలి



**రామభద్రపురం, నవభూమి:-** కాకర్లవలసగిరిజనులు సాగుచేస్తున్న భూములకు సాగు పట్టాలివ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్ చేశారు. గురువారం కారేడువలసలో భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ఏళ్లుగా గిరిజనులు సాగుచేస్తున్న భూములను ఎంఎస్ఎంఈ పార్కుకు కేటా యించడం దుర్మార్గమన్నారు.జిల్లాఅధికారులు గిరిజనులకు న్యాయంచేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కె.భీముడు, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కె.అప్పారావు, కార్యవర్గ సభ్యురాలు రవణమ్మ పాల్గొన్నారు.గిరిజనులకు కొత్త పథకాలు ప్రకటించాలి ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధి,సంక్షేమంకోసం ఆదివాసీదినోత్సవంలో కొత్త పథకా లు ప్రకటించాలని ఏపీ గిరిజన సంఘం నాయకులు పి.శ్రీను కోరారు. గురువారం రామభద్రపురంలో ప్రపంచ ఆదివాసీదినోత్సవం పురస్కరించుకొని కరపత్రాలను విడు దల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పరిష్కరించాలని కోరారు.గిరిజనప్రాంతాల్లో శతశాతం ఉద్యోగ, ఉపాధ్యాయుల నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు. కారేడువలస, కాకర్లవల సల్లో గిరిజనులు సాగుచేసిన భూములను అభివృద్ధి పేరుతో స్వాధీనం చేసుకోవడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు.ఈ సమస్య పరిష్కారమయ్యే వరకు గిరిజన సంఘ నాయకులు వారికి మద్దతుగా ఉంటారన్నారు.కార్యక్రమంలో సీఐటీయూ నాయ కులు బలసా శ్రీనివాసరావు, గిరిజన సంఘ నాయకులు రాంబాబు, తౌడమ్మ, జాంబ్రి, లక్ష్మి, లక్షణరావు పాల్గొన్నారు.

## ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి పనులు

**రామభద్రపురం, నవభూమి:-** జిల్లా పరిషత్‌కు సంబంధించి 15వ ఆర్థిక సంఘం రెండో క్వార్టర్ కింద రూ.8 కోట్లు రానున్నాయని, ఈ నిధులతో జిల్లాలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నామని సీఈవో సత్యనారాయణ తెలిపారు. గురువారం మండలంలోని బూసాయవలస పంచాయతీలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ పంచాయతీల్లో పారిశుధ్యం మెరుగుపరచడంలో ప్రజలు భాగస్వామ్యులు కావాలన్నారు. బూసాయవలస రక్షిత మంచినీటి పథకంలో ప్రతి 15రోజులకుక్లోరినేషన్ చేయించాలని ఆదేశించారు.గ్రీన్‌అంబాసిడర్లకు బకాయిలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకు న్నామని, 17 అంశాలపై ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తు న్నామని చెప్పారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో సన్యాసిరావు, డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణ, జూనియర్ అసిస్టెంట్ చిట్టూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

